
## పి.వి.బి. శ్రీరామమూర్తి



# వృత్తి స్వీకారం

పచ్చని పచ్చిక మీంచి చల్లగా, పరుగు తీస్తోన్న నల్లత్రాచులా కారు పరుగులు తీస్తోంది. విండో గ్లాసెస్ కిందికి దించేసి ప్రకృతి సౌంర్యాన్ని ఆస్వాదించటంలో లీనమైపోయాడు వంశీ. అప్పుడే తన వీధిలోకి ప్రవేశిస్తోన్న లేత సూర్యుని కిరణస్పర్శకు మంచు బిందు వులు జారిపడుతున్నాయి. దారికి రెండు వైపులా మామిడి తోటలు, జామ తోటలు, మరింత కొంత దూరం వెళ్లేసరికి బత్తాయి, నిమ్మతోటలు, గట్ల మీద ఏపుగా, బలిష్ఠంగా పెరిగిన టేకు చెట్లూ చూస్తుంటే, ఇదేదో నందనవనానికి ప్రతిరూపంగా భాసిస్తోంది అతడి కళ్లకి.

వంశీ ఈ ప్రాంతం వచ్చి సుమారు ముప్పయి సంవత్సరాలు దాటిపోయింది. అప్పుడిన్ని తోటలూ లేవు. రోడ్డూ లేదు. లింగాల వలస వెళ్లాలంటే ఎవరికైనా అదేదో కాశీ కాలినడకనే వెళ్లినంత భయపడేవారు. "ఒరే, వంశీ! మీ ఊరు రావటం కంటే కాశీ నడిచి వెళ్లటం సులభంరా!" అనేవాళ్లు మిత్రులు. విశాఖలో చదువుకునే రోజుల్లో.

పదో తరగతి వరకూ ఈ ప్రాంతంలోనే చదివాడు. లింగాలవలస అతని స్వంత ఊరు. తాతగారు సంపాదించిన అయిదెకరాల పొలం, ఒక మామిడి తోట, ఒక పెంకుటిల్లు, ఆ ఊళ్లో తమ ఆస్తి, పదిళ్లవాళ్లు తమ వాళ్లే!

ఏ పండగొచ్చినా అందరూ కలిసి పెద్దలంతా సరదాగా పేకాటలో దిగేవారు. అదీ ఉదయం నుండి సాయంకాలం వరకూ స్కోరు ఆడితే మనిషికి పోతే యాభై రూపాయలు, వస్తే రెండొందలో, మూడొందలో. జంతికలో, చేగోడీలో బుట్టలో పెట్టుకుని తింటూ, మధ్యమధ్యలో ఏవో సరదాగా కబుర్లు చెప్పుకునేవారు. పిల్లలయితే సాయంకాలం తోటలోకి కబాడీవో, కుంటాట్లో ఆడుకునేవారు.

'లింగాలవలస నుండి పెద్దూరుకి పది మైళ్ల దూరం. లింగాల వలసలో అయిదో తరగతి వరకే ఉండేది. ఆపై చదుకోవాలంటే పెద్దూరు వెళ్లాల్సిందే. అప్పట్లో కోర్సులు కాకపోయినా, అర్థం కాని విషయాలు మళ్లీ చెప్పాలన్నా, ఉదయమో, సాయంకాలమో ప్రైవేటు క్లాసులు పెట్టేవారు. ప్రైవేటు క్లాసుల్లో కూడా అటెండెన్స్ తీసుకునే వారు. ఆ ప్రైవేటు క్లాసుల కోసం ఈ రోజు నేను తీసుకుంటానంటే ఈ రోజునేను తీసుకుంటానని మాస్టార్లు తగూలాడుకునేవారు.

ఎనిమిదో గంటకల్లా తల్లి కేరియర్ సిద్ధం చేసేది. ప్రెసిడెంటు గారబ్బాయి వెంకట్రావు, మునసబు గారబ్బాయి రఘురాం, మరో అయిదుగురు ఓ బ్యాచ్‌గా ఉండేవారు.

ఆ సంవత్సరం టెన్త్ క్లాసులో వంశీదే స్కూలు ఫస్టు. అప్పట్లోలాగా అప్పుడు ఆరు వందలకి అయిదూ తొంభై వరకూ వచ్చేవి కావు.

వంశీకి వచ్చిన నాలుగు వందల మార్కులే చాలా గొప్ప.

"పంతులూ! మా వోడికి కొంత సాయం చెయ్యలేకపోయినావా? ఆడికి లెక్కల్లో అయిదు మార్కులు చాలక ఉండి పోనాదు" అన్నాడు సర్పంచ్.

వంశీకి ఏం జవాబు చెప్పాలో తెలీలేదు ఆ తరువాత "వాచర్ బుర్ర తిప్పనివ్వలేదు. అప్పటికే హా రూంలో ఇద్దరు మాటాడుకుం టున్నారని వార్నింగిచ్చారు" అన్నాడు

వెంకట్రావుకి చదువు మీద శ్రద్ధ తక్కువ. ఎప్పుడూ ఆటల వేపే దృష్టి. రఘురాంకీ, వెంకట్రావుకీ పడేది కాదు. "వెంకట్రావు మంచివాడు కాదు. వాడెప్పుడూ ఆడపిల్లలతో కబుర్లు చెప్పుకుంటూ ఉంటాడు. వాళ్లకేవో కొనిపెడతాడు. వాళ్ల నాన్నకి బోలెడు వ్యవ సాయం ఉంది. బాగా డబ్బుంది. నువ్వూ, నేనూ వాడితో తిరిగితే తగలడిపోతాం" అనేవాడు.

వంశీ, వెంకట్రావుతో అవసరమైతే మాట్లాడేవాడు. ఒక వెంకట్రా వనే కాదు. ఎవరితోనైనా ఎంత వరకూ మాట్లాడాలో అంత వరకే మాట్లాడేవాడు.

టెన్తయ్యాక ఇంటరెక్కడ జాయినవాలో తెలీలేదు. వంశీకైతే పట్నంలో చదువుకోవాలనుండేది. కానీ పట్నంలో చదవాలంటే బాగా డబ్బుండాలి. పంటలు అంతంత మాత్రం పండేవి. తండ్రి ఉద్యోగి కాదు. మేనమామ పట్నంలో ఉన్నాడు కదాని, తల్లి, తండ్రిని వెళ్లమంది. తండ్రి వెళ్లి అడిగితే మేనమామ నిష్కర్షగా చెప్పేశాడు, 'నేను ఆ భారాన్ని మోయలే'నని. తండ్రి ముఖం వేలాడేసుకుని వచ్చాడు. ఏం చేయాలో తోచలేదు.

సరిగ్గా ఆ సమయంలోనే పెద్దూరికి రెండు మైళ్ల దూరంలో వెంకటాపురంలో జూనియర్ కాలేజి ఓపెన్ చేశారు. ఎం.పి.సీ గ్రూప్ అయితే పెట్టారు గానీ, లెక్కలకే సరియైన లెక్చరర్ లేరు అదృష్టవశాత్తూ అప్పుడే ఎమ్మెస్సీ పాసైన ఒకాయన నెలకి మూడొం దలిస్తే చెప్తానని వచ్చాడు. కమిటీ అతన్ని మేథ్స్ లెక్చరర్‌గా నియ మించింది. అయితేనేం? శాయశక్తులా కష్టపడి చెప్పాడాయన. ఎలాంటి మొద్దుకీ అర్థమయ్యేలా చెప్పాడు.

ఇంటర్మీడియట్‌లో కూడా ఫస్టు క్లాసు రావటమే కాకుండా. మంచి మార్కులూ వచ్చాయి. వంశీకి ఇంజినీరింగ్ చేయాలని పించింది. తండ్రి ఎలా చదివించగలడు?

మేనమామ అప్పుడొచ్చాడు, నేను చదివిస్తానని. అమ్మకి అర్థమైంది, అతడెందు కంత ప్రేమ వొలకబోస్తూ వచ్చాడో. "నీ అభిమానానికి ధన్యులం నాయినా. మా స్తోమతుంటే చదివించు కుంటాం. లేకపోతే ఉన్నకాడికి, దొరికినకాడికి ఏదో ఉజ్జోగంలో జేర్పించుకుంటాం" అనేసింది ఖరాఖండీగా

మేనమామ నాగుపాములా బుస్సుమన్నాడు

తండ్రి ఎటూ చెప్పలేదు. మేనమామ వెళ్లాక తల్లిని దెబ్బలాడాడు. ఏం నొచ్చుకున్నాడో నని.

"ఏం ఆ రోజు మీరు ముఖం వేలాడేసుకుని వచ్చినపుడు మిమ్మల్ని పంపి నేనే తప్పు చేశానని నేనెంత బాధపడ్డాను. ఏదో మన బాధ మనం పడదాం. ఎవరికీ తలొంచొద్దు. ఎవర్నీ యాచించొద్దు. మీ పిత్రార్జితం ఎలాగూ ఉంది. దాన్ని ఎంతో కొంత కమ్మేయండి" అంది.

**ఆంధ్రప్రభ ఆదివారం అనుబంధం- ఎ.ఐ.కె.ఎఫ్. (అమెరికా) కలిసి నిర్వహించిన దీపావళి కథల పోటీలో సాధారణప్రచురణకు స్వీకరించిన కథ**

**చదువు పూర్తయి మైథిలితో పెళ్లయి సంవత్సరం తిరక్కుండానే తల్లీ, తండ్రీ ఒకరి తరువాత ఒకరు, ఏ జబ్బూ లేకుండానే చనిపోవటం వంశీని క్రుంగదీసింది. మొదట్లో ఇండియా వదిలి వెళ్ల టానికి ఇష్టం లేకపోయినా, ఇక్కడుండి ఆ బాధ భరించటం కష్టమని వచ్చిన అవకాశం వదులుకోవద్దని మైథిలి సలహా మేరకు, అమెరికా వెళ్లటానికి ఇష్టపడ్డాడు వంశీ.**

అనుకున్నట్టే విశాఖలో వంశీకి గవర్నమెంటు కాలేజీలో సీటు రావటం. షావుకారి నాగరాజు మూడెకరాలు కొనుక్కోటంతో, వంశీ చదువు ఇబ్బంది లేకుండా అయిపోయింది.

చదువు పూర్తయి మైథిలితో పెళ్లయి సంవత్సరం తిరక్కుండానే తల్లీ, తండ్రీ ఒకరి తరువాత ఒకరు, ఏ జబ్బూ లేకుండానే చనిపోవటం వంశీని క్రుంగదీసింది. మొదట్లో ఇండియా వదిలి వెళ్ల టానికి ఇష్టం లేకపోయినా, ఇక్కడుండి ఆ బాధ భరించటం కష్టమని వచ్చిన అవకాశం వదులుకోవద్దని మైథిలి సలహా మేరకు. అమెరికా వెళ్లటానికి ఇష్టపడ్డాడు వంశీ. మైథిలి కూడా ఎం.ఓ.ఏ. అయి ఉండటంతో, అక్కడ ఇద్దరికీ దగ్గర దగ్గరే ఉద్యోగాలు కుదరటం. తల్లీ, తండ్రీ మళ్లీ అతనికి సంతానరూపంలో వచ్చేయటం వంశీకి ఎంతో ఆనందాన్నిచ్చింది.

కారు ఊళ్లోకి చేరేసరికి వంశీకి గతమంతా రీలులా కళ్ల ముందు కదలాడింది.

"సార్! కారు ఎక్కడాపమంటారు?"

"కొంచెం ముందుకు పోనీ. ఆ కనిపించే రామ్మందిరం దగ్గరాపు." అన్నాడు.

కారు రామ్మందిరం దగ్గరికెళ్లి ఆగింది. ఊరు బాగా మారింది. అప్పటి పూరిళ్లు ఎక్కడా కనిపించలేదు. చుట్టూ వీధికిరువైపులా స్లాబిళ్లే. నాలుగైదు చోట్ల డబ్బా ఫోన్లు. వీధిలోంచి దారిని బురద చేస్తూ మురికి నీరు మాత్రం అడ్డూ ఆపూ లేక ప్రవహిస్తోంది. కారు చుట్టూ జనం.

"ఎవులు కావాలి బాబూ?"

అతని తండ్రికి మిత్రుడు. ఇంజినీరింగ్ చదవమనీ, అన్ని విధాలా ప్రోత్సహించిందీ రాఘవయ్య మాస్టారు. అందుకే "రాఘవయ్య మాస్టారింటి కెళ్లాలి" అని కారు డోరు తీసుకుని దిగేసరికి, చేతిని కళ్లకి అడ్డంగా పెట్టుకుని, రెప్పలు టపటపలాడిస్తూ, "ఎవరు బాబూ నువ్వూ?" అన్నాడు.

ఒకప్పుడు ఒత్తుగా ఉన్న జుట్టు-ఇప్పుడు బుర్ర చుట్టూ మాత్రమే మిగిలి ఉంది. చేతిలో సిగిరెట్టు సగం వెలుగుతూ ఉంది. భుజమ్మీద తువ్వాలు, లుంగీ మడిచి కట్టుకున్న ఆ వ్యక్తిని చూస్తూనే, "డింగరీ, బావున్నావా?" అన్నాడు వంశీ.

అంతే! ఆ మాటను బట్టి పోల్చేసి "ఓవులూ, వొంశీ బాబా? ఎంతోడివైపోయినావు? ఎన్నాళ్ల కెన్నాళ్లకీ చూడగలిగాను?" అని రెండు చేతులతో చుట్టేసి. మళ్లీ అంతలోనే వదిలేసి, "బాబూ! తమ రిన్నాళ్లకి కనిపించిన సంబడంతో పట్టేసుకున్నాను. ఏమనుకోకు" అన్నాడు.

డింగరి అంటే ఇంటి మంగలి. ఏ పండు గొచ్చినా అయిదో గంటకి లేసి నలుగు పెట్టి తలంటేవాడు. నెలయ్యేసరికి కత్తెర్లు పట్టుకుని కటింగ్‌కి వచ్చేసేవాడు.

ఇంక అంతే!

చాకలి బుల్లిగాడు, కోరడ సూరయ్య, షావుకారి నాగరాజు కొడుకు ఒక్కొక్కరూ చుట్టూ చేరిపోయారు. "ఎక్కడుంటున్నావు? పిల్లలూ, అమ్మేది?" ఇత్యాది ప్రశ్నలన్నీ వేసేసి, "ఆదర్శప్రభువులు ఒకరి తర్వాత ఒకరు పోన్రు. పార్వతీపరమేస్వర్లే" అని తలిదండ్రుల

ప్రస్తావన తెచ్చేసరికి అతని కళ్లు చెమ్మగిల్లాయి. తమాయించుకొని, "అయితే డింగరీ, పిల్లలేం చేస్తున్నారు?" అన్నాడు.

"పెద్దాడు బి.ఏ. పాసైనాడు. ఉజ్జోగం వస్తాదని చూసి చూసి ఇసిగెత్తి వృత్తిలో దిగిపోనాడు. చిన్నోడికి నా పనే" అన్నాడు కళ్ల నీరు పెడుతూ. "బతకటం కష్టంగా ఉంది."

ఒక్కొక్కరూ వాళ్ల కష్టాలు చెప్పుకున్నారు.

వర్షాలు లేవు. పంటల్లేవు. వెంకట్రావు రాజకీయంగా బాగా పెరిగిపోయాడు. ఎమ్మెల్యే అయి మంత్రి అయాడు. అతని భార్య జిల్లా పరిషత్ ఛైర్ పర్సన్. మునసబు కొడుకు మండల ప్రెసిడెంట యాడు. నాగరాజు సినిమా హాలు కట్టి కొడుక్కిచ్చాడు. ఇలా చాలా విషయాలు తెలుసుకున్నాడు.

"రాఘువయ్య మాస్టారెలా ఉన్నారు?" అని అడిగాడు.

"అదిగో, ఆ బాబు ఇటు కాసే వస్తన్నారు" అంటున్నంతలోనే మూగిన జనాన్ని చూసి, మంత్రిగారొచ్చేరేమో అనుకుని, 'మంత్రి వస్తే ముందువెనుకలు కార్లుండాలిగా' అనుకుని "ఎవర్రా?" అన్నారు.

వంశీ, రాఘువయ్య కెదురెళ్లి అతని కాళ్ల దగ్గర వంగి నమస్కరించి. "నేనండీ! వంశీని" అన్నాడు.

"అరె... నాన్నా! వంశీ!... ఏమదృష్టం? ఏమదృష్టం ఎంత సేపైంది వచ్చి?" అన్నారు, ఆనందంతో గట్టిగా చుట్టేస్తూ.

చుట్టుపక్కల జనాలే "ఉప్పుడే వచ్చినాడు" అని జవాబు చెప్పేశారు.

అందరికీ నమస్కారం చేసి, "నేను రెండు రోజులుంటా మళ్లీ కలుస్తా" అని రాఘవయ్య మాస్టారిని కారెక్కమనీ, వాళ్లింటికెళ్లారు. ఇంటికెళ్తూనే "ఏమేవ్? ఎవరొచ్చారో చూడు" అన్నారు.

గురువమ్మ చూస్తూనే "మన పంతులు గారబ్బాయి వంశీ కాదూ? అవున్నా, అమ్మాయి, పిల్లలూ ఏరీ? వాళ్లెవర్నీ తీసుకురాకుండా ఒక్కడివే రావటం బాలేదుస్మీ!" అన్నారామె.

ఆ తరువాత ఆప్యాయంగా వడ్డించి, వద్దంటున్నా వినకుండా 'తిను తిను' అంటూ కంచంలో అన్నం, కూరలూ వేస్తూంటే వంశీకి తల్లి గుర్తొచ్చి కళ్ల నీళ్లు పెట్టుకున్నాడు. ఆ విషయం గమనించిన ఆమె. "ఎవరికెంత ప్రాప్తమో అంతే! అయినా నిక్షేపంలా నువ్వు ప్రయోజకుడవటం, వాళ్ల చేతులతో నీకు అక్షింతలు వెయ్యటం అన్నీ సక్రమంగా చేశారు మరి కొంచెం పెరుగు వేస్తానుండు. నీకు బెల్లపావకాయ చాలా ఇష్టం వేస్తా నుండు" అని తేవటానికి వెళ్లారామె.

ఆ రోజూ, ఆ రాత్రి రాఘవయ్య గారితో కబుర్లు చెప్పాడు రాఘవయ్య గారూ, వంశీ అభివృద్ధిని చూసి మురిసిపోయారు.

"మాస్టారూ! మిమ్మల్నో సలహా అడగాలనుకుంటున్నా."

"ఏంటినాయినా, అడుగు."

"మీ దగ్గర చెప్పకేం? మీ దయ వల్ల, తలిదండ్రులు చేసుకు పుణ్యం వల్ల నేనివాళ కోటీశ్వరుణ్ని, మేం భార్యాభర్తలిద్దరం సంపాదిస్తున్నాం. ఆ మధ్య భారతదేశం నుండి ఒక బృందం వచ్చింది మన ఆంధ్రప్రదేశ్ నుండీ. ఒక మంత్రి తన బృందంతో రావటం జరిగింది. ప్రవాసాంధ్రుల సమావేశంలో ఆంధ్రాలో పరిశ్రమలు స్థాపించి, ఆంధ్రప్రదేశ్‌ని ఆదుకోమని అభ్యర్థించారు. పుట్టిన ఊరూ, పెరిగిన దేశం, కన్నతల్లిని ఎంత దూరం వెళ్లినా మరచిపోలేం కదా? వాళ్ల సూచన బాగుందనిపించింది మీ అభిప్రాయం కూడా తెలుసుకుని నిర్ణయం తీసుకుందామని అనుకుంటున్నాను" అన్నాడు, వచ్చిన విషయం వివరిస్తూ.

రాఘవయ్యగారు అయిదు నిముషాలు సుదీర్ఘమైన ఆలోచనలో పడి, తేరుకుని, "చాలా మంచిది నాయినా, ఒక మంచి పని నువ్వు చేస్తానంటే నేనెందుకు కాదంటాను?" అని వేడి నిట్టూర్పు విడిచారు. "కానీ, వంశీ! ఒక్క విషయం ఆలోచించు. ఇవాళ ఈ దేశం నుండి ఎంత మంది అమెరికానో, లండనో, ఇంకే దేశమో వెళ్లిపోతున్నారు. కారణం ఏంటంటావు?"

"నా దృష్టిలో సగం కంటే ఎక్కువ మంది ఈ దేశంలో బతకలేక తమకు గుర్తింపు లేక వెళ్లిపోతున్నారు. మేధావివర్గానికీ దేశంలో విలువ లేకుండా పోయింది. ఒక టెన్త్ క్లాసు పాసయిన వ్యక్తి బడా రాజకీయ నాయకుడై ఒక అయ్యేయెస్సాఫీ సర్ని నోర్ముయ్ అంటున్నాడు. ప్రతిభకు విలువెక్కడుంది? ఈ రాజకీయలబ్ధి కోసం వాళ్లకి తోచినట్లు చేస్తున్నారు. నువ్వు పెట్టు బడి పెడతావు, ఆధిపత్యం వాళ్లు చెలాయిస్తారు.

"డబ్బు సంపాదన మీద యావ ఎక్కువైపోయింది మాస్టారూ!"

"నిజమే. కానీ అందరూ అలాగే వెళ్తున్నారంటావా?

"మీరే చెప్పండి."

"నా దృష్టిలో సగం కంటే ఎక్కువ మంది ఈ దేశంలో బతకలేక తమకు గుర్తింపు లేక వెళ్లిపోతున్నారు. మేధావివర్గానికీ దేశంలో విలువ లేకుండా పోయింది. ఒక టెన్త్ క్లాసు పాసయిన వ్యక్తి బడా రాజకీయనాయకుడై ఒక అయ్యేయెస్సాఫీ సర్ని నోర్ముయ్ అంటున్నాడు. ప్రతిభకు విలువెక్కడుంది? ఈ రాజకీయలబ్ధి కోసం వాళ్లకి తోచినట్లు చేస్తున్నారు. నువ్వు పెట్టు బడి పెడతావు, ఆధిపత్యం వాళ్లు చెలాయిస్తారు. మరి కొన్నాళ్లలో ప్రైవేటు రంగంలో కూడా మేధావులకు స్థానం లేకుండా పోతుంది. అక్కడా రిజర్వేషన్లు పెడతామంటున్నారు నేను రిజర్వేషన్లకు వ్యతిరేకిని కాను. రిజర్వేషన్ సౌకర్యం పొంది ఎంతో ఉన్నతస్థితిలో ఉన్నవాళ్లు కూడా. వాళ్లా సౌకర్యం ఎందుకు వదులుకోరు? నిజంగా ఆర్థికంగా చితికిపోయి, ఇంకా కొబ్బరి తాళ్లు, జనపనార తాళ్లు నేసుకుంటున్న బలహీనులను వీళ్లాదుకుంటున్నారా? రేపలా వెళ్దాం పద. రిజర్వేషన్ సౌకర్యం ఉండీ ఉద్యోగాల్లేక, తిండికి కరవై రిక్షాలు తొక్కుకుంటున్నవాళ్లకి ప్రభుత్వసౌకర్యాలందుతున్నాయా? ఎదుగుతున్న ఒక వర్గం వాళ్లే ఎదిగిపోతున్నారు. వాళ్లు వాళ్లింకా ఎదగాలనే ఆరాటపడుతున్నారు వాళ్ల పిల్లల్నీ, మనవళ్లని పైకి తీసుకురావాలనే తెగ తాపత్రయపడిపోతున్నారు. అంతే గాని, తమ కులంలో ఎంత మంది ఇంకా దౌర్భాగ్య స్థితిలో అలమటిస్తున్నారో వాళ్లు పట్టించుకోలేరు నువ్వెంతో దేశానికి చెయ్యాలనుకుంటావు. ఈ దేశంలో సంపద పెట్టుబడి పెట్టి, ఆదుకోమన్న ఆ మంత్రి దగ్గర ఎన్ని వందల కోట్లు అక్రమార్జన ఉందో? వంశీ, ఈ దేశంలో పంచాయితీ సర్పంచ్ మొదలు ప్రధాన మంత్రి వరకూ ఉన్న రాజకీయనాయకులు, తమ ఆస్తులలో పదో వంతు ఈ దేశానికి ఖర్చు చేస్తే ఈ పథకాలే అవసరం లేకుండా, పేదరికం నిర్మూలన జరుగుతుంది ఒక విషయం మనకి తెలిసిందే. వెంకట్రావు తాతకి నువ్వు చదువుకునే రోజులలో మహా ఉంటే యాభై ఎకరాలుంటుంది. ఇవాళ నువ్వొచ్చే దారి చుట్టూ ఉన్న తోటలన్నీ వెంట్రావువే. విశాఖపట్టణంలో ఓ పది అపార్ట్మెంట్లు, హైదరాబాద్‌లో రెండు ఫ్యాక్టరీలు,

మదరాస్‌లో స్టార్ హోటల్...

ఇంత ఆస్తి ఎలా పెరిగిందంటావ్? అయిదు సంవత్సరాలు సర్పంచ్ చేస్తే లక్షాధికారి... మున్సిపల్ ఛైర్మన్ అయితే కోటీశ్వరుడు ఎమ్మెల్యే చేస్తే కోటీశ్వరుడు... ఈ దేశం ఎప్పుడు బాగుపడుతుంది? అవినీతి పుట్ట యిపోయింది. రాజకీయలబ్ధి కోసం రిజర్వే షన్ల కార్చిచ్చు పెంచి కులాల మధ్య అంతరా లు సృష్టిస్తున్నారు. ప్రాంతీయభేదాలు రెచ్చ గొట్టి, ప్రజల్ని బలిపశువులను చేస్తున్నారు. అరవై ప్రాంతాలలో తిండి లేక మలమల్లాడి పోయిన చైనా, ఇవాళ అమెరికాతో సమా నంగా ఉంది..."

మాస్టారు ఆవేశంతో చెప్పుకెళ్తుంటే వంశీకి భయం వేసింది బీ.పీ పెరిగితే ఏం కొంప మునుగుతుందోనని!

"సరే! మాస్టారూ! అలా వెళ్లొద్దాం. పాతవాళ్లందర్నీ కలుద్దాం!" అన్నాడు.

ఆ విషయం అక్కడికి ఆపేసి, భుజాన కండువా వేసుకుని చేతికర్ర తీసుకుని "ఏమోయ్! అలా వెళ్లొస్తాం" అని కేకేశారు.

"మాస్టారూ! జనార్దన ఎక్కడున్నాడిప్పుడు? అన్నాడు. జనార్దనుడంటే మాస్టారి ఒకే ఒక్క కొడుకు.

"ఖమ్మంలో డిప్యూటీ కలెక్టర్‌గా ఉన్నాడు. వాడికీ ఒకే కొడుకు. మెడిసిన్ ఫైనలియర్" అన్నారు.

రెండడుగలు ముందుకు వెళ్లి, "మన చౌదరి నాయుడుండేవాడు. ఏం చేస్తున్నా డు?" అన్నాడు.

"ఇంకేం చౌదరినాయుడు? కొడుకు పోయాడు. ఆ దిగులుతో పక్షవాతం వచ్చి పోయాడు. వాళ్లావిడే ఉంది. తిండి లేక, నానా అవస్థలు పడుతోంది."

"అయ్యో! అలాగా? వెంకట్రావుకి చుట్టమే గదా!"

"వెంకట్రావుకి సునం కనిపిస్తున్నామా? మేరయితే ఉందిక్కడ. కానీ వాడుండడు. వాళ్లావిడ జిల్లా నాయకురాలు. ఈ ఊళ్లో నీతో చదువుకున్నవాళ్లందరూ నాయకులే కానీ, ఈ ఊళ్లో సగానికి పైగా జనానికి తిండి ఉండదు" అంటున్నంతలో,

"ఎవులు మాస్టారూ? ఇతగానూ?" అనే ప్రశ్న వినిపించింది.

"మన పంతులుగారబ్బాయి, వంశీబాబు."

"ఏటీ, బాగున్నావా నాయినా, నువ్వే గావాల అమెరికాలో ఉన్నావు?"

"ఆ, నేనే బాగున్నావా?"

"ఏం బాగు, వర్షాలు లేవు. పంటలు లేవు. బొట్టెడు కూలికి పట్నం పోందు చిన్నోడు. బెజవాడల రిచ్చా తొక్కుతండాదు. కాలాడక, కన్నాడక ఇలా తంటాలు పడతన్నా" అన్నాడు.

మరి కొంచెం ముందుకెళ్లేసరికి డింగరి కలిశాడు. "బాబూ... మమ్మల్ని కాసింత దయతో సూదండి. ఊళ్లో మంత్రిగారు న్నారన్న పేరే గానీ.... మానాటి పేదోల్లకేం ఉపయోగం నేదు" అన్నాడు.

"నే చెప్పలేదూ స్వాతంత్రం వచ్చాక దేశాన్ని దోచుకున్నవాడు బాగా పెరిగిపోతున్నాడు. పశువుల గడ్డి తినేసేవాడు అధికారం చేతిలో ఉంచుకుని నీతులు చెప్తాడు హత్యా లు. దోపిడీలు చేసినవాడు ఉన్నతస్థానంలో నిష్పూచీగా ఉన్నాడు."

మళ్లీ మాస్టారిలో ఆవేశం ఉరకలు వెయ్య టం గమనించిన వంశీ, "మాస్టారూ! మీరు బాగా అలసిపోయినట్టున్నారు. ఇంటికెళ్లండి

**ఛైర్మన్ అయితే కోటీశ్వరుడు ఎమ్మెల్యే చేస్తే కోటీశ్వరుడు... ఈ దేశం ఎప్పుడు బాగుపడుతుంది? అవినీతి పుట్ట యిపోయింది. రాజకీయలబ్ధి కోసం రిజర్వే షన్ల కార్చిచ్చు పెంచి కులాల మధ్య అంతరా లు సృష్టిస్తున్నారు. ప్రాంతీయభేదాలు రెచ్చ గొట్టి, ప్రజల్ని బలిపశువులను చేస్తున్నారు. అరవై ప్రాంతాలలో తిండి లేక మలమల్లాడి పోయిన చైనా, ఇవాళ అమెరికాతో సమా నంగా ఉంది..."**

డింగరి సాయంతో నేను పాత మిత్రులను కలుసుకుని వస్తా" అన్నాడు

ఏ కళనున్నారో రాఘవయ్యగారు సరే నన్నారు. డింగరి సాయంతో వంశీ ఊరంతా తిరిగాడు. చాలా విషయాలు తెలుసుకున్నాడు. అతనికి ఊరి పరిస్థితి అర్థమైంది. ఒకనాడు ఇది శుద్ధ పల్లెటూరు. ఇప్పుడిది నగరవాతారణం పాగలా వ్యాపించిన పల్లెటూరు. అప్పుడు పూర్తిగా అవిద్యతో నిండి ఉంటే, ఇప్పుడు అవినీతితో నిండి ఉంది. అప్పుడు పూరిళ్లు, ఇప్పుడు స్లాబిళ్లయాయి. అప్పుడు తిండికి లేనివాళ్లు ఇప్పుడు అలానే ఉన్నారు. అప్పుడు అయిదూ, పదెకరాలు ఉన్నవాళ్లు ఇప్పుడు భూస్వాములయ్యారు. పెత్తందార్లయారు. రాజకీయనాయకులయ్యారు. పెరుగుతున్న చెట్లు, తల్లి వేళ్లను మరచిపోతున్నాయి.

చదువుకుందామనుకున్నవాళ్లు పై చదువుల కెగబ్రాగలేక చతికిలబడిపోతున్నారు. చదు వు లేకపోయినా, డబ్బుతో చదువును కొను క్కోగలిగినవాళ్ల సంఖ్య బాగా పెరిగింది.

గుండె కన్నీళ్లు కార్చింది.

పుట్టిన ఊరు తన తల్లి తిరిగిన ఊరు. తన తండ్రి మనను పడిన ఊరు!

ఏదో చెయ్యాలి!

ఏం చెయ్యాలి? ఎలా చెయ్యాలి?

మాస్టారికి తన ఆవేదన చెప్పాడు మాస్టారూ రాత్రంతా ఆలోచించారు.

"బాబూ! నువ్వొక్కడివీ ఏం చెయ్యగలవు?"

"ప్రతి ఒక్కరూ అలానే అనుకుంటే ఈ దేశం ఏమవుతుంది మాస్టారూ? నా వంతు గా ఈ దేశానికి కాకపోయినా, నా జన్మస్థలా నికి. నేను పుట్టిన ఊరి కోసం ఏదైనా చెయ్యాలి. ఏం చెయ్యమంటారో చెప్పండి!" అన్నాడు.

అలా అన్నప్పుడు వంశీ గుండె నిండా తల్లే ఆవహించింది. కళ్ల నిండా తండ్రీ రూపమే!

"బాబూ, వంశీ, నేను చెప్పినట్టు చేస్తావా?"

"చెప్పండి మాస్టారు!"

"ఈ గ్రామంలో ఓ పదిమంది పేద విద్యార్థుల నెంచుకో. వాళ్ల పై చదువుల కయ్యే ఖర్చు భరించగలవా?"

"అదే మాత్రం మాస్టారూ! నామాట కాదనను అంటే ఒక విషయం."

"చెప్పు నాయనా!"

"ఈ గ్రామాన్ని దత్తత తీసుకుంటున్నాను. ఈ ఊళ్లో తిండి లేక అలమటిస్తోన్న వృద్ధు లెంత మందో ఉన్నారు. వాళ్ల అవసరాలకి నేను డబ్బు పంపిస్తాను. అది మీ ద్వారా వాళ్లకందాలి. మీ మీద నాకా విశ్వాసం ఉంది పేద రైతులు కొంత మందిని గుర్తించండి మాస్టారూ, వాళ్ల వ్యవసాయం ఖర్చులకి నేను సాయం చేస్తాను. డింగరి లాంటివాళ్లని పైకి తీసుకురావటానికి నా శాయశక్తులా కృషి చేస్తాను. అవసరమైతే అమెరికాలో నాతో ఉన్న తెలుగువాళ్ల సహా యాన్ని తీసుకుంటాను. కొన్నాళ్లు ప్రయోగా త్మకంగా చేసిన తరువాత, కనిపించే 'ప్రగతి' ని బట్టి ప్రణాళికను మారుద్దాం. దీనికి మీరు బాధ్యత వహించాలి. మీకు నమ్మకమైన మరి కొంత మందిని మీరే తీసుకోండి. డబ్బు గురించి ఆలోచించ కండి!" అన్నాడు.

మాస్టారి కళ్లు అమృతవర్షం కురిశాయి.

"దీర్ఘాయుష్మాన్ భవ!" నిండు మనసుతో దీవించారు. ●